RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 258 సోమవారం జూలై 14 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH



## దుబ్బాక నియోజకవర్గంలో దళారుల దందా....

# ఇందిరమ్మ ఇండ్ల పేరిట వసూళ్ల దందా....



**గజభీంకర్ అశోక్**
**నేషనల్ కాంగ్రెస్ వారియర్స్ జిల్లా అధ్యక్షులు**

- ◆కాయ్ రాజా కాయ్ అంగట్లో ఇందిరమ్మ ఇండ్ల పేరిట వసూళ్ల దందా
- ◆ఎదల పొట్టగొడుతున్న చోటామోటా నాయకులు
- ◆అందిన కాడికి దండుకోవడమే వారి లక్ష్యం
- ◆కాంగ్రెస్ పాలనలో జోరుగానే ఇందిరమ్మండ్ల పేరిట పైసా వసూల్.
- ◆దళారుల,దందాతో పేదల కళ కలగానే మిగిలిపోతుంది.
- ◆ఇందిరమ్మ ఇండ్ల కమిటీల పేరుతో డబ్బులు వసూళ్ల కు పాల్పడుతున్నారని ఆరోపణలు
- ◆20వేల నుంచి 30 వేల వరకు ఇస్తే ఇంద్రమ్మ ఇల్లు లబ్ధిదారులకు
- ◆ఇండ్ల పేరిట పైసా వసూళ్ల రాజ్యమేలుతుంది
- ◆అర్హులైన లబ్ధిదారులకు లిస్టులో పేరు వచ్చినా తొలగించి ఇల్లు ఉన్నవారికి కేటాయించారు.
- ◆గామాల్లో ఉన్న ప్రజలను అడిగితే తెలుస్తుంది మీకే
- ◆మా బాధలు ఎవరికి చెప్పుకోవాలని లబో దిబో మంటున్న గ్రామ ప్రజలు

మనప్రజాప్రతినిధి//దుబ్బాక: పేదలు ఆత్మగౌరవంతో బతకాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని అత్యంత పేదలకే తొలివిడతలో ప్రాధాన్యం ఇస్తామని ఆదివాసులకు గిరిజనులకు ఎన్ని ఇండ్లైనా ఇస్తామని గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయడం జరిగింది. కానీ కొన్ని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల పేరుతో లబ్ధిదారుల నుండి వసుళ్ళకు పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లో 20,000 నుంచి 30,000 వేల వరకు ఇస్తే ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు లేకపోతే లిస్టులో పేరు ఉండదు మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి, ఇండ్లు ఉన్నవారికి ఇస్తాము వాళ్లు డబ్బులు ఇస్తే ఇందిరమ్మ ఇండ్ల అనిజోరుగానే ప్రచారం.కానీ గ్రామాలలో పెద్ద ఎత్తున ఇండ్ల పేరుట పైసా వసూల్ రాజ్యం మేలుతుంది అని పేదలు ఇందిరమ్మ ఇల్లు వస్తుంది సంతోషం కంటే పైసా వసూల్ చేస్తున్న నాయకుల మీద పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చొరవ తీసుకొని అసలైన లబ్ధిదారులకు ఇంద్రమ్మ ఇల్లు కేటాయించాలని ఎవరైతే పేదల దగ్గర డబ్బులు తీసుకున్నారు వాళ్ళ డబ్బులు వాళ్ళకు ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు. గత ప్రభుత్వంలో నోచుకోని ఇండ్లు ఈ ప్రభుత్వంలోనైనా ఇందిరమ్మ ఇండ్లు దక్కుతుందనుకుంటే దళారుల దందాతో పేదల కళ కలగానే మిగిలిపోతుంది అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారియర్ గజ బింకర్ అశోక్ కాంగ్రెస్ పార్టీపై పెద్ద ఎత్తున ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు నుండి కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని పనిచేసినందుకు ఈరోజు మా దగ్గరే పైసా వసూల్ చేయడం కరెక్టేనా అని కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన గ్రామాలలోకి వెళ్తే తెలుస్తుంది మీకు వాళ్ళ బాధలేంటో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉన్న లేకపోయినా పార్టీని నమ్ముకొని భుజాల మీద కష్టకాలంలో కూడా కండవ వేసుకొని మోసినము మాకే ఇలా అన్యాయం జరిగితే అర్హులైన నిరుపేదలైన లబ్ధిదారులకు న్యాయం ఎలా జరుగుతుంది అని ఆవేదన..?

2


# దళారుల దందాతో
# పేదల కల కలగానే మిగిలిపోతుంది



మొదటి పేజీ తరువాయి

- -ఇండ్ల పేరిట పైసా వసూళ్ల రాజ్యమేలుతుంది
- -మా బాధలు ఎవరికి చెప్పుకోవాలని లబోదిబోమంటున్న గ్రామ ప్రజలు
- -ఇందిరమ్మ ఇండ్ల పండగ కంటే ఇందిరమ్మ ఇండ్లలో గందరగోళం,
- -20వేల నుంచి 30 వేల వరకు ఇస్తే ఇంద్రమ్మ ఇల్లు లబ్ధిదారులకు.
- -దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మీరే మాకు దిక్కు న్యాయం చేయండి.
- -అక్రమ వసూళ్ల కు పాల్పడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్.

## ఇందిరమ్మ ఇండ్ల
## కమిటీల పేరుతో పైసా వసూళ్లు...





సిద్ధిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లో గత ప్రభుత్వం లో నిరుపేద పేదలైన ఇల్లు లేని వారికి దక్కకుండా ఈ ప్రజా ప్రభుత్వం లోనైనా ఇందిరమ్మ ఇండ్లు దక్కుతుందని ఆశతో లిస్టులో పేరు వచ్చిన సంతోషం కంటే. ఇదే అదునుగా భావించిన చోటామోటా నాయకులు ఎవరైతే పైసలిస్తారు వాళ్లకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు. డబ్బులు ఇవ్వని వారి బిల్లులు ఆఫ్ చేస్తాం. అని బెదిరింపులకు పాల్పడుతున్నారు అని గ్రామాలలో ఆరోపణలు కాంగ్రెస్ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారు డబ్బులు ఇవ్వలేదని పేర్లు లిస్టులో నుండి తీసేస్తున్నారు పేదలకు మంజూరు చేస్తున్నామంటూ ప్రభుత్వం చెప్తున్నా ఇందిరమ్మ ఇండ్లు అధికార పార్టీ నాయకులు మాత్రం ఇండ్లు ఉన్న వారికే ఇల్లు ఇస్తున్నారు అని గ్రామస్తులు ఆవేదన మేము ఎవరివైతే అర్హులై కలిగిన నిరుపేదలకు కచ్చితంగా మాకు ఇందిరమ్మ ఇల్లు దక్కాల్సిందే దక్కని ఎడల పెద్ద ఎత్తున దుబ్బాక నియోజకవర్గం లో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అక్బర్ పేట భూంపల్లి మండలంలోని పలు ఆరోపణలు నేషనల్ కాంగ్రెస్ జిల్లా వారియర్ అధ్యక్షులు గజబింకర్ అశోక్ మాట్లాడుతూ అక్బర్ పేట మండలంలోని పలు గ్రామాలలో పర్యటిస్తే ఇందిరమ్మ ఇండ్ల గురించి పలు ఆరోపణలు వెలువడుచున్నాయన్నారు



అనంతరం మండలంలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల గురించి లబ్ధిదారులు ఎవరిని అడగగా సుమారు 20వేల నుంచి 30 వేల వరకు ఇస్తే కానీ ఇంద్రమ్మ ఇల్లు లబ్ధిదారులకు చేకూరయి అన్నారు దుబ్బాక నియోజకవర్గం లో కాంగ్రెస్ గ్రామాలలో ఉన్నటువంటి ఇందిరమ్మ కమిటీ సభ్యులు తో పాటు మండల పరిధిలోని సభ్యులు అడుగుచున్నారని లబ్ధిదారులు విన్నవించుకున్నారు. వాపోయారు ఇప్పటికైనా లబ్ధిదారులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా,దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిని కోరుచున్నారు ఇండ్ల పేరిట డబ్బులు వసూలు చేసినా వారి నుండి తిరిగి పేదలకు ఇస్తే న్యాయం చేసిన వాళ్ళం అవుతాం. మంజూరు అయిన వాళ్లకు ఎటువంటి సమాచారం లేకుండా లిస్టులో నుంచి తొలగించి ఇల్లు ఉన్న వాళ్లకే ఇల్లు ఇచ్చారు ఇలాంటి ప్రతి గ్రామంలో ఎన్నో ఉన్నాయి ఇల్లు లేని వాళ్లకు ఇల్లు ఇవ్వాలి కాబట్టి నియోజకవర్గ ఇన్చార్జి చొరవ తీసుకొని లబ్ధిదారులకు న్యాయం చేయాలని సూచించారు నేషనల్ కాంగ్రెస్ పార్టీ వారియర్ గజబింకర్ అశోక్ అక్బర్ పేట భూంపల్లి మండలం.


RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 03 సంచిక 491 సోమవారం 14 జులై 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana



## వైఫై 'రాణి'లు

మహిళా శక్తికి ఇంటర్నెట్ బాధ్యతలు

గ్రామీణ తెలంగాణలో సరికొత్త 'కనెక్టివిటీ' శకం!

డిజిటల్ విప్లవానికి డ్వాక్రా మహిళల సారథ్యం!

టీఫైబర్ నెట్‌తో కొత్త ఆదాయ వనరులు,

రూ.5 లక్షల రుణంతో ఆర్థిక సాధికారత

ప్రతి ఇంటికీ హై-స్పీడ్ నెట్.. ఓ పైలట్ ప్రాజెక్ట్ సక్సెస్

*తెలంగాణలోని స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) మహిళలు ఇప్పుడు ఆర్థిక స్వావలంబనలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నారు! తమ పొదుపుతో ఆర్థికంగా నిలదొక్కుకొని, చిరు వ్యాపారాలు, మహిళా శక్తి కేంద్రాల నిర్వహణలో ఇప్పటికే అద్భుతమైన ప్రతిభ చాటుతున్న ఈ మహిళలు, త్వరలో గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలను అందించే కీలక బాధ్యతలను స్వీకరించనున్నారు. ఇంటింటికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక టీఫైబర్ నెట్ కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.*

**హైదరాబాద్ జులై 13:** గ్రామీణ ప్రజలకు అంతర్జాల సేవలు మరింత సులువుగా అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, ఈ బాధ్యతలను స్వీకరించే మహిళలకు ఆర్థికంగా మరింత చేయూతనిచ్చేందుకు స్త్రీనిధి కింద ఒక్కొక్కరికి రూ.5 లక్షల రుణం అందించనున్నారు. ప్రస్తుతం, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పథకం అమలుకు ఆసక్తి కలిగిన మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

టీఫైబర్ నెట్‌తో గ్రామీణ డిజిటల్ విప్లవం

కేంద్ర ప్రభుత్వం 'భారత్ నెట్' పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తుండగా, తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలోనే మిషన్ భగీరథ పథకం పైపులైన్‌ల పనులతో పాటు అదే కందకాల్లో ఫైబర్ తీగలను కూడా వేశారు. దీని ద్వారా గ్రామాల్లో ప్రతి ఇంటికీ అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఫైబర్ నెట్ సౌకర్యం అందించాలని లక్ష్యంగా

మిగతా 2లో

రాజకీయ విభేదాలు ఉండొచ్చు కానీ,

## శత్రుత్వాలు ఉండొద్దు

అధికారం అంటే బాధ్యత, త్యాగం,

ప్రజా ప్రయోజనాల పరిరక్షణ

దేశంలో కొత్త 'బ్రహ్మోస్' పరీక్షా కేంద్రం

రక్షణ రంగంలో భారత్ మరింత స్ట్రాంగ్?

'కాకోరి ఘటన' శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తాం

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు




2

దేశవ్యాప్తంగా ఓటరు జాబితా

## సమగ్ర సవరణ!

వచ్చే నెల నుంచే స్టార్ట్?!

చివరిసారిగా 'సవరణ' చేసిన ఓటరు లిస్టులు అందుబాటులోకి

జులై 28 తర్వాతే ఈసీ తుది నిర్ణయం

వచ్చే నెల (ఆగస్టు) నుంచి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఓటరు జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్ - ను చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) సమాయత్తం అవుతోంది. ఇందుకోసం ఎక్కడికక్కడ ఎన్నికల యంత్రాంగాలను క్రియాశీలం చేస్తోంది.




2



2

## గూడ్స్ రైలులో మంటలు

డీజిల్ తరలిస్తున్న రైలులో మంటలు

పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం

తమిళనాడులోని తిరవల్లూరు సమీపంలో భారీ అగ్నిప్రమాదం



## వైభవంగా బోనాలు

మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, తొలి బోనం సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

బోనాలు సమర్పించిన పలువురు నాయకులు, అధికారులు

**సికింద్రాబాద్:** సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎంకు పూర్ణకుంభంతో అర్చకులు స్వాగతం పలికారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ముఖ్యమంత్రికి వేదాశీర్వచనాలు అందించారు. సీఎం వెంట మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని సీఎం రేవంత్ రెడ్డి ప్రార్థించారు. మహంకాళి బోనాల జాతర సికింద్రాబాద్‌లో ఘనంగా సాగుతోంది. ఆలయం వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా 6 వరుసలుగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు

మిగతా 2లో

## ఆదివారానికి కొత్త అర్థం

ఆదివారం అంటే మాంసం, మద్యమా?

కరీంనగర్ 'గర్షకుర్తి' సరికొత్త సంప్రదాయం!

ఏపీ, తెలంగాణ గ్రామాల్లో ఆదర్శనీయ మార్పు

**కరీంనగర్, జూలై 13:** సాధారణంగా ఆదివారం వచ్చిందంటే చాలు... తెలంగాణలో మాంసం, మద్యం విందులు సర్వసాధారణం. 'ఫన్ డే'గా పిలుచుకునే ఈ రోజును మాంసాహార, మద్య ప్రియులు ఎంజాయ్ చేయకుండా ఉండలేరు. అయితే, కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలం గర్షకుర్తి గ్రామం ఈ సంప్రదాయానికి పూర్తి భిన్నంగా నిలుస్తోంది. ఇక్కడ ఆదివారాన్ని ఒక పవిత్రమైన రోజుగా భావిస్తూ, మద్యం సేవించడం, మాంసం తినడం వంటివి పూర్తిగా నిషేధించారు. గర్షకుర్తి చూపిన ఈ మార్పు ఇప్పుడు చుట్టుపక్కల గ్రామాలకు కూడా విస్తరిస్తోంది.

**ప్రవచన మహిమ:** ఆధ్యాత్మిక బోధనతో సమాజంలో మార్పు గర్షకుర్తి గ్రామంలో ఈ విశేషమైన మార్పు రావడానికి ప్రధాన

మిగతా 2లో



## నేడే కొత్త రేషన్ కార్డుల పంపిణీ

రాష్ట్రంలో 95.56 లక్షలకు చేరిన రేషన్ కార్డులు

3.09 కోట్ల మంది లబ్ధిదారులు

కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనున్న ప్రభుత్వం



2



2

కాళేశ్వరం అప్పగిస్తే

## మూడు రోజుల్లో నీళ్లిస్తం..

చేతగాకుంటే తప్పుకోండి..

కమిషన్లు, కంపుమాటలతో కాలం వెల్లదీస్తున్నరు

సర్కార్‌కు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సవాల్

## డీజిల్ తరలిస్తున్న రైలులో మంటలు

**తిరువల్లూర్:** తమిళనాడులోని తిరువల్లూరు సమీపంలో డీజిల్ లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలులో మంటలు చెలరేగాయి. చెన్నై పోర్టు నుంచి 52 వ్యాగన్లలో బెంగళూరుకు ఇండియన్ ఆయిల్ తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఒక వ్యాగన్‌లో లేచిన మంటలు వేగంగా ఇతర వ్యాగన్లకు వ్యాపించాయి. పెద్దఎత్తున మంటలు ఎగిసిపడటంతో సమీప ప్రాంతాల ప్రజలు భయాందోళనకు లోనయ్యారు. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి ఏమీ కాలేదని రైల్వే అధికారులు తెలిపారు.సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకొన్న అగ్నిమాపక సిబ్బంది విద్యుత్తు సరఫరాను నిలిపివేశారు. అనంతరం మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాద నేపథ్యంలో పలు లోకల్ రైళ్లను తాత్కాలికంగా నిలిపివేశారు. ఎనిమిది ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. మరో ఐదు రైళ్లను దారి మళ్లించారు. స్వల్పదూరం ప్రయాణించే మరో ఎనిమిది రైళ్లను కూడా రద్దు చేసినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు.

## వైభవంగా బోనాలు

భక్తులు భారీగా పొటెత్తుతున్నారు. నేడు బోనాలు, ఫలహారబండ్ల ఊరేగింపు, 14న రంగం, పోతరాజుల గావు, అంబారీపై అమ్మవారి ఊరేగింపు ప్రక్రియ జరగనుంది. ఆలయ పరిసరాల్లో నగర పోలీసులు పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేశారు. పట్టు వస్త్రాలు, తొలి బోనం : సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఘనంగా ప్రారంభమయ్యే సందర్భంగా అమ్మవారికి తెల్లవారుజామునే మహా మంగళ హారతి ఇచ్చారు. అమ్మవారిని హైదరాబాద్? జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు దర్శించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, తొలి బోనం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం బోనాల ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మంచి వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. అమ్మవారికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బోనం సమర్పించారు.అమ్మవారిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కుటుంబసమేతంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మా రావు దర్శించుకుని, అమ్మవారికి బోనం సమర్పించారు. హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌దత్తాత్రేయ, మాజీ మంత్రి మల్లారెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద, సింగర్ మంగ్లీ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఆదివారానికి కొత్త అర్థం

కారణం ప్రవచనకర్త భూపతి శ్రీనివాస్ చేసిన బోధనలు. ఈ ఏడాది మార్చి 2వ తేదీ నుంచి గ్రామంలో మహాభారతం, రామాయణాలపై ప్రవచనాలు చేస్తూ, ఆదివారం ప్రాముఖ్యతను ఆయన వివరించారు. "ఆదివారం సూర్యభగవానుడికి ప్రీతికరమైన రోజు. ఆరోజు మద్యం తాగరాదు, మాంసం తినవద్దు" అని స్పష్టం చేశారు. భూపతి శ్రీనివాస్ ప్రవచనాలతో స్ఫూర్తి పొందిన గ్రామస్తులు సమావేశం నిర్వహించి, ఆదివారం రోజున మద్యం, మాంసం వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని తీర్మానం చేసుకున్నారు. ఈ నిర్ణయాన్ని ప్రతి ఇంటికీ చేరవేసి, గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ప్రత్యేక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. అప్పటినుంచి గ్రామస్తులంతా, వయసుతో సంబంధం లేకుండా, ఈ నియమాన్ని కఠినంగా పాటిస్తున్నారు.

**శాస్త్ర, ఆరోగ్య కోణాలు: ఆదివారం ఎందుకు భిన్నంగా ఉండాలి?**
గర్షకుర్తి గ్రామం తీసుకున్న ఈ నిర్ణయానికి కేవలం ఆధ్యాత్మిక కారణాలే కాకుండా, శాస్త్రీయ, ఆరోగ్యపరమైన అంశాలు కూడా మద్దతు ఇస్తున్నాయి.

ఆధ్యాత్మిక నేపథ్యం: ఈ ఏడాది ఉగాది సందర్భంగా పండితులు బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి కూడా ఆదివారం మాంసం, మద్యం ముట్టుకోకూడదని సూచించారు. "సూర్యుడు బాగుంటే తెలంగాణలో సుక్కా, ముక్కా ముట్టుకోవద్దు. అలా చేస్తే రాష్ట్రం బ్రహ్మాండంగా ఉంటుంది, ఆరోగ్యం బాగుంటుంది" అని ఆయన వివరించారు. హిందూ సంప్రదాయం ప్రకారం, ఆదివారం సూర్యుడికి అంకితం. ఈరోజున మాంసాహారం, మద్యం సేవించడం మంచిది కాదని ధర్మశాస్త్రాలు, పురాణాల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఒక శ్లోకం ప్రకారం, ఆదివారం నాడు ఈ నియమాలు పాటించిన వారికి వ్యాధులు, దుఃఖం, దరిద్రం ఉండవని, సూర్యలోకాన్ని చేరుకుంటారని చెప్పబడింది.

**ఆరోగ్య ప్రయోజనాలు:** సాధారణంగా మాంసాహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఆదివారం విశ్రాంతి తీసుకునే రోజు కాబట్టి, ఆయుర్వేదం ప్రకారం తేలికైన, సాత్విక ఆహారం తీసుకోవడం ఉత్తమం. ఇది శరీరాన్ని శుద్ధి చేసి, మానసిక ప్రశాంతతను అందిస్తుంది.

**జ్యోతిష్య ప్రాముఖ్యత:** జ్యోతిష్య శాస్త్రం ప్రకారం కూడా ఆదివారం చాలా పవిత్రమైన రోజు. మద్యం, మాంసం వంటివి మనసును ప్రభావితం చేసి అశాంతికి దారితీస్తాయని భావిస్తారు.

**చారిత్రక పరిణామం:** బ్రిటీష్ పాలనలో ఆదివారం సెలవు దినం కావడంతో, అప్పటి నుంచి మాంసం తినే అలవాటు పెరిగింది. అంతకు ముందు మన దేశంలో ఈ సంప్రదాయం విస్తృతంగా ఉండేది కాదు.

ఆదర్శంగా నిలుస్తున్న గ్రామాలు: ఆదివారం నాడు మద్యం, మాంసానికి దూరంగా ఉండేది గర్షకుర్తి గ్రామం మాత్రమే కాదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో మరికొన్ని గ్రామాలు కూడా ఈ నియమాన్ని పాటిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయి:

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్: ఆదివారం మద్యం, మాంసం దుకాణాలు కూడా బంద్ చేస్తారు.

ఆదిలాబాద్ జిల్లా రాంపూర్: ఆదివారం 'నో ఆల్కహాల్, నో నాన్‌వెజిటేరియన్ డే'గా పాటిస్తారు.

నంద్యాల జిల్లా ఎస్. కొత్తూరు (ఆంధ్రప్రదేశ్): వందల ఏళ్లుగా ఆదివారం మద్యం, మాంసం ముట్టుకోరు. ఆదివారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రీతికరమైన రోజుగా భావిస్తారు.

అనంతపురం జిల్లా అడిగుప్ప (ఆంధ్రప్రదేశ్): 500 ఏళ్లుగా ఈ నియమాన్ని పాటిస్తున్నారు. దేవుడి దయ వల్ల తమ గ్రామం రక్షించబడిందని కృతజ్ఞతగా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు.

నంద్యాల జిల్లా పాణ్యం మండలం కొత్తూరు (ఆంధ్రప్రదేశ్): ఆదివారం పూట మటన్, చికెన్ దుకాణాలు మూసి ఉంచుతారు. ఈ రోజును అక్కడ 'వెజిటేరియన్ డే'గా భావిస్తారు.గర్షకుర్తి గ్రామస్తుల ఈ వినూత్న నిర్ణయం చుట్టుపక్కల గ్రామాలకు కూడా స్ఫూర్తినిస్తోంది. ఇది సమాజంలో ఆరోగ్యకరమైన, ఆధ్యాత్మిక మార్పుకు నాంది పలికిందని చెప్పవచ్చు

# దేశవ్యాప్తంగా 'ఓటరు జాబితా సమగ్ర సవరణ'కు సన్నాహాలు

ఢిల్లీ: వచ్చే నెల (ఆగస్టు) నుంచి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఓటరు జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్ – ను చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) సమాయత్తం అవుతోంది. ఇందుకోసం ఎక్కడికక్కడ ఎన్నికల యంత్రాంగాలను క్రియాశీలం చేస్తోంది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఓటరు జాబితా సమగ్ర సవరణను మొదలుపెట్టేందుకు ఈసీ సన్నాహాలు చేస్తోంది. వివిధ రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులు (సీఈఓలు) ఆయా రాష్ట్రాల్లో చివరిసారిగా ఓటరు జాబితా సమగ్ర సవరణ జరిగిన తర్వాత ప్రచురితమైన ఓటరు జాబితాలను బయటికి తీస్తున్నారు. వాటిని తమ అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులోకి తెస్తున్నారు. దేశ రాజధాని దిల్లీలో 2008లో, ఉత్తరాఖండ్‌లో 2006లో చివరిసారిగా ఓటరు జాబితాల సవరణకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించారు. ఆయా సంవత్సరాల్లో ప్రచురించిన ఓటరు జాబితాలను దిల్లీ సీఈఓ, ఉత్తరాఖండ్ సీఈఓ అధికారిక వెబ్‌సైట్‌లలో ఇప్పుడు అందుబాటులోకి తెచ్చారు. ఈ ఏడాది అక్టోబరు – నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో చివరిసారిగా 2003లో ఓటరు జాబితా సమగ్ర సవరణ జరిగింది. ఆ ఏడాది ప్రచురితమైన ఓటరు జాబితాలోని సమాచారం ఆధారంగానే ఇప్పుడు బిహార్‌లో ఓటరు జాబితా సమగ్ర సవరణ జరగబోతోంది.ఓటరు జాబితా సమగ్ర సవరణను ఈసీ చేపట్టడం అనేది రాజ్యాంగబద్ధమైన అంశమేనని, బిహార్‌లో ఆ ప్రక్రియను నిర్వహించొచ్చని గతవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అయితే దేశవ్యాప్తంగా ఈ డ్రైవ్‌ను చేపట్టే అంశంపై జులై 28 తర్వాతే కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తుది నిర్ణయాన్ని తీసుకుంటుందని అధికార వర్గాలు అంటున్నాయి. ఎందుకంటే అకస్మాత్తుగా బిహార్‌లో ఎస్ఐఆర్ డ్రైవ్‌ను నిర్వహించడం వల్ల ఎంతోమంది ఓటుహక్కును కోల్పోతారంటూ దాఖలైన పిటిషన్లపై ఆ తేదీన మరోసారి దేశ సర్వోన్నత న్యాయస్థానంలో వాదనలు జరగనున్నాయి. జన్మస్థలం ఆధారంగా విదేశాలకు చెందిన అక్రమ వలసదారుల పేర్లను దేశంలోని ఓటరు జాబితాల నుంచి తొలగిస్తామని కేంద్రం ఎన్నికల సంఘం అంటోంది. ప్రత్యేకించి వివిధ రాష్ట్రాల్లో బంగ్లాదేశ్, మయన్మార్ వలసదారులు ఓటు హక్కు పొందారని అంటున్నారు. అలాంటి వారి పేర్లను ఓటరు లిస్టుల నుంచి తొలగించనున్నారు. కాగా, ఈ ఏడాది చివర్లో బిహార్‌లో, వచ్చే సంవత్సరం అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# రాజకీయ విభేదాలు ఉండొచ్చు కానీ, శత్రుత్వాలు ఉండొద్దు

**లఖ్‌నవూ:** లఖ్‌నవూలో కొత్తగా ఏర్పాటైన బ్రహ్మోస్ ఏరోస్పేస్ పరీక్షా కేంద్రంతో రక్షణ రంగంలో భారత్ ఆత్మ నిర్భరత మరింత బలోపేతం అవుతుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దాని వల్ల ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. ఆదివారం లఖ్‌నవూలోని నేషనల్ పీజీ కాలేజీలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత చంద్రభాను గుప్తా విగ్రహాన్ని, స్మారక పోస్టల్ స్టాంపును ఆయన ఆవిష్కరించారు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చంద్రభాను గుప్తా కీలక పాత్ర పోషించారని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. అధికారం అంటే పదవులు, హోదాలు మాత్రమే కాదని, బాధ్యత, త్యాగం, ప్రజా ప్రయోజనాల పరిరక్షణ అందులో కీలక భాగాలనే సందేశాన్ని ఇచ్చేలా చంద్రభాను గుప్తా జీవించారని కొనియాడారు. రాజకీయ విభేదాలు ఉండొచ్చు కానీ, శత్రుత్వాలు ఉండొద్దనే గొప్ప సందేశాన్ని ఆయన అందించారని రక్షణమంత్రి పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రానికి మూడుసార్లు సీఎంగా సేవలు అందించినా, జాతీయ ఎజెండాతోనే చంద్రభాను గుప్తా ముందుకు సాగారని గుర్తు చేశారు. ఈక్రమంలోనే 1963లో 'కామరాజ్ ప్లాన్' కారణంగా సీఎం పదవికి ఆయన రాజీనామా చేశారని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. ప్రజల మద్దతుతో సీఎం అయిన ఒక నేత, కేవలం కొంతమంది అయిష్టత కారణంగా గద్దె దిగిపోవడం ఆనాడు ఎలా జరిగి ఉంటుందో మనం ఊహించుకోవచ్చన్నారు.స్వాతంత్ర్య ఉద్యమ కాలం నాటి 'కాకోరీ ఘటన' శతాబ్ది ఉత్సవాలను లఖ్‌నవూలో ఘనంగా నిర్వహిస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ప్రకటించారు. లఖ్‌నవూకు సమీపంలోని కాకోరీ రైల్వే స్టేషన్‌లో ఆనాడు చోటుచేసుకున్న ఘటన నేటికీ అందరికీ గుర్తుందన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఈ ఉత్సవాలను జరుపుతామని తెలిపారు. 1925 ఆగస్టు 9న కాకోరీ గ్రామం వద్ద ఓ రైలు నుంచి బ్రిటీష్ ప్రభుత్వపు నిధులను హిందుస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్ విప్లవ యోధులు స్వాధీనం చేసుకున్నారని ఆయన చెప్పారు.

## నేడే కొత్త రేషన్ కార్డుల పంపిణీ

హైదరాబాద్: పేదలకు రేషన్ పథకంలో తెలంగాణ రాష్ట్రం సరికొత్త మైలురాయికి చేరుకుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. జులై 14వ తేదీ నాటికి రాష్ట్రంలో మొత్తం రేషన్‌కార్డుల సంఖ్య 95,56,625కి లబ్ధిదారుల సంఖ్య 3,09,30,911కి పెరగనుందని ఆయన తెలిపారు. ఆహారభద్రతలో(ఫుడ్? సెక్యూరిటీ) భాగంగా తెలంగాణ సర్కారు ఈ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించనున్నట్లు ఉత్తమ్ కుమార్ వెల్లడించారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే సభలో కొత్త కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. ఈ మేరకు శనివారం ఉత్తమ్ ఓ ప్రకటనను విడుదల చేశారు.ఏటా రూ.1150 కోట్ల భారం : కొత్తగా 3,58,187 రేషన్‌కార్డులను సోమవారం జారీ చేయనున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. తద్వారా 11,11,223 మందికి లబ్ధి కలుగుతుందని వివరించారు. పాత కార్డుల్లో కొత్త సభ్యుల్ని 4,41,851 మందిని చేరుస్తున్నామని ఆయన చెప్పారు. మొత్తం 15,53,074 మందికి రేషన్ ప్రయోజనం కలుగుతందని ఉత్తమ్? కుమార్ రెడ్డి వెల్లడించారు. మొదటిదశగా నారాయణపేట జిల్లాలో గతంలో నిర్వహించిన సభ ద్వారా 2,03,156 కొత్త రేషన్ కార్డులు మంజూరుచేశామని చెప్పారు. అందులో లబ్ధిదారుల సంఖ్య 5,90,488 మంది అని వివరించారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా : పాతకార్డుల్లో అదనంగా చేర్చిన సభ్యులు 6,39,784 మందని అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మొత్తం 12,30,272 మంది రేషన్ అందుకుంటున్నారని ఆయన తెలిపారు. రెండోదశ ఈనెల 14వ తేదీ నుంచి లబ్ధిదారుల సంఖ్య 15,53,074 మందికి పెరగనుందని ఆయన వెల్లడించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా, పారదర్శకతతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇదని ఉత్తమ్? తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జారీ, పేర్లను చేర్చడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి రూ.1150.68 కోట్ల ఆర్థిక భారం అదనంగా పడుతుందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## 'వైఫై రాణి'లు

పెట్టుకున్నారు. ఈ మహత్తర ప్రాజెక్టు పర్యవేక్షణ బాధ్యతను టీఫైబర్ సంస్థకు అప్పగించారు.ఇప్పటికే టీఫైబర్ సేవలు కలెక్టరేట్లు, ఎంపీడీవో, పంచాయతీ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా విజయవంతంగా నడుస్తున్నాయి. ప్రస్తుతం, టీఫైబర్ సిబ్బంది గ్రామాల్లో ఇంటర్నెట్ సిగ్నల్ లభ్యత, ఫైబర్ పైపుల స్థితి, ఇంటర్నెట్ వేగానికి కేబుళ్ల అనుకూలత వంటి అంశాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. గ్రామాల్లో ఈ సేవలు అందుబాటులోకి వస్తే, కేవలం రూ.300కే 20 ఎంబీపీఎస్ వేగంతో 4జీ, 5జీ ఇంటర్నెట్ సౌకర్యం ప్రజలకు లభ్యం కానుంది.

**డ్వాక్రా మహిళలదే కీలక పాత్ర ఆదాయంతో పాటు సాధికారత:**
ఈ పథకం అమలులో డ్వాక్రా మహిళల పాత్ర అత్యంత కీలకం. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, మరియు గ్రామాల్లో ఇంటర్నెట్ కావాలనుకునే వారికి కనెక్షన్లను అందించే బాధ్యత పూర్తిగా నిర్వాహక మహిళలదే. ఈ బాధ్యతల వల్ల డ్వాక్రా సంఘాల సభ్యులకు గణనీయమైన అదనపు ఆదాయం లభించనుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఒక్కదానిలోనే 48,264 మహిళా సంఘాలు ఉండగా, 5.22 లక్షల మంది డ్వాక్రా సభ్యులు ఉన్నారు. వీరందరికీ ఇది ఒక గొప్ప అవకాశంగా మారనుంది.టీఫైబర్ అధికారులు ఇప్పటికే స్వశక్తి మహిళలకు ఇంటర్నెట్ నిర్వహణ బాధ్యతలు అప్పగించడంపై విస్తృతంగా కసరత్తు చేస్తున్నారు. నారాయణపేట జిల్లాలో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి, అక్కడ ఈ సేవలను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉంది.

**స్త్రీనిధి, వడ్డీలేని రుణాలతో రెట్టింపు లబ్ధి**
గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ వసతి కల్పించేందుకు స్త్రీ నిధి కింద ఒక్కొక్కరికి రూ.5 లక్షల రుణం అందిస్తారు. ఇది వారికి ఇంటర్నెట్ పరికరాలు, నిర్వహణ ఖర్చులను తీర్చడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల కోసం ఇప్పటికే రూ.344 కోట్లను విడుదల చేసింది. ఇందులో రూ.300 కోట్లు గ్రామీణ మహిళా సంఘాలకు, రూ.44 కోట్లు పట్టణ మహిళా సంఘాలకు జమ చేయబడుతున్నాయి.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ రుణాలతో పాటు, వడ్డీలేని లోన్‌లు కూడా లభించడం వల్ల మహిళా సంఘాల్లో కొత్త ఆశలు చిగురించాయి. పురపాలక పరిధిలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదికలు సిద్ధం చేసి పంపుతున్నారు. ఈ పథకం పునఃప్రారంభం కావడం వల్ల ఎంతో మంది మహిళలకు లబ్ధి చేకూరనుంది, ఇది వారి ఆర్థిక స్థితిని మరింత మెరుగుపరుస్తుంది.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మహిళా సంఘాల వివరాలు

| | | |
|---|---|---|
| గద్వాల | 6,896 | 76,128 |
| మహబూబ్‌నగర్ | 11,649 | 1,23,859 |
| నారాయణపేట | 8,356 | 90,879 |
| నాగర్ కర్నూల్ | 13,633 | 1,46,916 |
| వనపర్తి జిల్లా | 7,730 | 84,456 |

మొత్తంగా, ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ అక్షరాస్యతను పెంచడమే కాకుండా, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించి, వారిని సమాజంలో మరింత శక్తివంతంగా మారుస్తుంది. ఇది తెలంగాణ ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం.

# కాళేశ్వరం అప్పగిస్తే 3 రోజుల్లో నీళ్లిస్తం..

**గోదావరిఖని, జూలై 13 :** 'రైతాంగానికి నీళ్లు ఇవ్వడం చేతకాకపోతే కాళేశ్వరం ప్రాజెక్టును మాకు అప్పగించండి.. 3 రోజుల్లో ప్రతి ఎకరాకు సాగునీరందిస్తాం' అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి స్పష్టంచేశారు. ఆదివారం ఆయన పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నివాసంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో రైతాంగానికి సాగునీరు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతుందని మండిపడ్డారు. ప్రస్తుతం కాళేశ్వరం జోన్ పరిధిలో ఉన్న ప్రాజెక్టుల్లో లక్షలాది ఎకరాలకు కావాల్సిన సాగునీరు సిద్ధంగా ఉన్నదని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్‌లు, కంపు మాటలతో కాలం వెల్లదీస్తున్నదని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి, నీళ్ల మంత్రి అజ్ఞానంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉంటే రేవంత్ పాలన అప్పుల పాల్జేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# నేరేడుచర్ల పట్టణంలో కంపు కొడుతున్న మురికి కాలువలు

-నిర్లక్ష్యంగా వహిస్తున్న నేరేడుచర్ల మున్సిపాలిటీ.
-మురుగునీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది
-ఎలాంటి రోగాల బారిన పడాల్సి వస్తుందో ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు
-అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏ మాత్రం దృష్టి పెట్టడం లేదని ప్రజలలో పెద్ద ఎత్తున గుసగుసలు
-సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందడానికి ఈ ఘటన నిదర్శనం.



మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల మున్సిపాలిటీ: పార్టీ గావ్ ఛలో ఘర్ ఛలో ప్రోగ్రాం నేరేడు చర్ల మండలం పట్టణ కమిటీ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో 11 వ వార్డ్ లో అన్ని వీదులు పరిశీలించటం జరిగినది.సరస్వతి శిశు మందిర్ దగ్గరలోని చర్చి రోడ్డు లో కనీసం డ్రైనేజి కూడా లేకపోవడం వలన ఇండ్లలోని వృధా నీరు కాలి స్థలాల్లోకి నిల్వ ఏర్పడి మురికి కూపంగా మారాయి దీనితో పందులు చేరి మరింత మురికి కూపంగా మారాయి అక్కడ దోమలు పెరిగి ప్రజలు జ్వరాలు ఇతర జబ్బులతో ఇబ్బంది పడుతున్నారు.మున్సిపాలిటీ చెత్త బండ్లు లోపలికి రావడంలేదని,డ్రైనేజీలు సరిగా తీయడం లేదని వాపోయారు.మున్సిపాలిటీ వారు వేంటనే స్పందించి డ్రైనేజిలు ఏర్పాటు చేయాలని,వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లోరాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,కాలం నాగయ్య,ఉపాధ్యక్షులు జూలూరి అశోక్,గంధం శావయ్య,,సోషల్ మీడియా ఇంచార్జి పుల్లెంల సైదులు పాల్గొన్నారు.



# డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన మురళీమోహన్



శ్రీకాకుళం జిల్లా//ఆమదాలవలస ప్రజా ప్రతినిధి దినపత్రిక: పార్టీ నమ్మిన బాధ్యత ప్రజలు కోసం పోరాటం డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన మురళీమోహన్ ఆమదాలవలస నియోజకవర్గం సరుబుజ్జిలి మండలం కొత్తకోట (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం) డైరెక్టర్ గా జనసేన పార్టీ సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పైడి మురళీ మోహన్ గారు శనివారం సాయంత్రం చైర్మన్ శివాల సూర్యం కోపరేటివ్ బ్యాంక్ , మండల ప్రజల, జనసైనికులు, ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.

# బీసీలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం




కల్లూరు//మనప్రజాప్రతినిధి న్యూస్ జులై 13:బీసీలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఖమ్మం జిల్లా కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం బ్రహ్మరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. గతంలోనూ, ఇప్పుడు, ఎప్పుడూ కూడా బీసీలకు న్యాయం చేసే దమ్మున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా, పదవులను ఇవ్వడంలోనైనా, సంక్షేమం విషయంలోనైనా బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శం అని కొనియాడారు. బీసీ కులాలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి, మరియు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గానికి శాసనసభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నేరేడుచర్లలో నూతన గ్రంథాలయం నిర్మాణం జరిగే నా..?

-అరకొర వసతులే దర్శనమిస్తున్నాయి గ్రంథాలయంలో.
-నేరేడుచర్ల పట్టణంలో గ్రంథాలయం పై అధికారుల చిన్నచూపు.
-సొంత గ్రంథాలయం లేని విద్యార్థులు అనేక ఇబ్బందులు
- ఆర్థిక స్తోమతి ఉన్నవారు హైదరాబాద్ తదితర ప్రాంతాలకు కోచింగ్ వెళ్తుండగా, పేద,మధ్యతరగతి యువత మాత్రం గ్రంథాలయాల వైపు చూస్తున్నారు.
-సొంత గ్రంథాలయం కట్టాలని ఇప్పటివరకు ఇంకా ఆ ఊసే లేదు
-నిరుద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు
-సొంత భవనానికి నిధులు మంజూరు చేస్తే గ్రంథాలయం ఏర్పాటు చేసి విద్యార్థులకు అండగా ఉండాలని కోరుకుంటున్నారు.



మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:హుజూర్ నగర్ నియోజకవర్గంలో మండల లో చూస్తే నేరేడుచర్ల మండలం జనాభా ఎక్కువనే చెప్పవచ్చు ఇంత పెద్ద మున్సిపాలిటీ లో లైబ్రరీ కి సరైన బిల్డింగ్ లేకపోవడం తో పాఠకులు ఇబ్బంది పడుతున్నారని,పోటీపరీక్షలకు ప్రిపేర్ అయ్యే వారికి సరైన వసతులు లేవు నూతన బిల్డింగ్ ఏర్పాటు చేసి వాళ్లకు కావాల్సిన సౌకర్యాలు అందుబాటులో ఉంటే చదువుకోవడానికి సరైన వసతులు కల్పిస్తే పోటీ పరీక్షలో నేరేడుచర్ల మండలంలో ఎంతోమంది చుట్టుపక్కన గ్రామాలలో నిరుపేదలైన విద్యార్థులు వాళ్లకు ఆసరా ఉన్నట్లయితే కాబట్టి తక్షణమే సొంత బిల్డింగ్ అమలు చేసి విద్యార్థులకు మేలు చేసిన వాళ్ళు అవుతారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,కాలం నాగయ్య,ఉపాధ్యక్షులు జూలూరి అశోక్,గంధం శావయ్య,,సోషల్ మీడియా ఇంచార్జి పుల్లెంల సైదులు పాల్గొన్నారు.

# మధుకు ఘనంగా సన్మానం చేసిన సిపిఎం నేతలు



తల్లాడ//మనప్రజాప్రతినిధి న్యూస్ జులై 13:కాకతీయ యూనివర్సిటీ పరిధిలో గల న్యాయవాద కోర్సులలో ఖమ్మంజిల్లా తల్లాడ మండలం నూతనకల్లు గ్రామ నివాసి కళ్యాణపు మధు ఈ నెల 09 న రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు.విషయాన్ని తెలుసుకున్న సీపీఎం నేతలు శీలం సత్యనారాయణరెడ్డి,అయినాల రామలింగేశ్వరరావు ల బృందం మధు ను శాలువ కప్పి సత్కరించారు.పేద ప్రజలకు న్యాయం చేసే దానికి న్యాయవాద వృత్తిలో పని చేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు.కృష్ణయ్య,మోహన్ రావు,పకిరమ్మ,ప్రకాష్ పాల్గొన్నారు.

# పుచ్చకాయల సోమిరెడ్డిని పరామర్శించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధిజూలై 13 : ఖమ్మం జిల్లా వేంసూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పుచ్చకాయల సోమిరెడ్డి ఇటీవల పాముకాటుకు గురై అనారోగ్యం పాలయ్యారు .విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పుచ్చకాయ సోమిరెడ్డి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు ధైర్యంగా ఉండాలని తెలిపారు. మంత్రి తుమ్మల వెంట సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సిద్దిపేట రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక..



సిద్ధిపేట//మనప్రజాప్రతినిధి:సిద్ధిపేట రజక సంఘం గౌరవ అధ్యక్షులుగా భూంపల్లి రాజలింగం, భూంపల్లి కనకరాజు ఎన్నికయ్యారు. ఆదివారం సిద్ధిపేటలో రజక సంఘం పట్టణ కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా భూంపల్లి లింగస్వామి, ఉపాధ్యక్షుడిగా చెవిటి శ్యామ్, కార్యదర్శి కోడూరి మల్లికార్జున్, సహాయక కార్యదర్శిగా నారాయణరావుపేట నరేష్,కోశాధికారి అంతగిరి పోచయ్య, డైరెక్టర్లు భూంపల్లి చందు, అల్లీపురం మల్లేశం, చిట్టపురం బిక్షపతి,బోనగిరి శ్రీనివాస్,భూంపల్లి శ్రీహరి, మీడియా అడ్వైజర్ చెవిటి సంతోష్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన ఎన్నికైన కార్యవర్గాన్ని నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు భూంపల్లి లింగస్వామి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ సంఘ అభివృద్ధి, సామాజిక సంక్షేమం దిశగా సంఘ సభ్యులతో కలిసికట్టుగా ముందుకు సాగుతామన్నారు. ఇప్పటికే ఆగిపోయిన కార్యక్రమాలను తిరిగి ప్రారంభించి, సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాను అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి శ్రీనివాస్,చెవిటి రాజు,బోనగిరి కనకయ్య,కానిగంటి అంజయ్య,బోనగిరి నందం కోడూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్టార్టర్ల దొంగల బెడద నుంచి కాపాడండి సార్....





ప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం : ఏర్పేడు మండలంలో ఈ మధ్యకాలంలో ప్రత్యేకించి మేరలపాక గ్రామం పై దొంగలు దృష్టి సారిస్తున్నారు. రైతులందరూ కూడా అప్పులు చేసి బోర్లు వేసుకొని నీటి వసతి ఏర్పరచుకొని వాటికి మోటారు అమర్చి స్టార్టర్లు అమర్చుకోవడం జరిగింది. ఈ రైతుల పొలాలన్నీ కూడా ఊరికి కొంచెం దూరంలో ఉండటం వలన దొంగలకు అతిశలభంగా స్టార్టర్లను దొంగిలించి. స్టార్టర్ లోపల ఉన్న రాగి వైర్లను కేబుల్ వైర్లను దొంగిలించడం. పనిగా. పెట్టుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన కొంత మంది రైతులు స్టార్టర్ని ఇటీవల కాలంలో దొంగిలించడం జరిగింది. మళ్లీ రైతులందరూ కూడా స్టార్టర్ని అమర్చుకొని వ్యవసాయం సాగు చేసుకుంటున్న సమయంలో నేటి రాత్రి సుమారుగా 25 మంది రైతుల స్టాటర్లు కేబులు దొంగిలించడం జరిగింది. ఈ యొక్క రైతులందరూ కూడా కన్నీటిపరివెంతమయ్యారు... రైతులందరూ కూడా గతంలో స్టార్టర్ దొంగతనాలు ఎవరైతే పాల్పడుతున్నారు వారిపై నిగా ఉంచాలని పోలీసు వారిని వేడుకుంటున్నారు...నాగరాజా మునికృష్ణ రమణ శ్రీనివాసులు మారయ్య రవి రమణారెడ్డి మునిరాజా గురు ప్రసాద్ వెంకటయ్య గురవయ్య శంకరయ్య చెంచయ్య టి నారాయణ రెడ్డి గురువారెడ్డి ఎస్ నారాయణ రెడ్డి వెంకటయ్య టి వీరి మోటార్ స్టాటర్లను . ఇంకా కొంతమంది రైతులు దొంగిలించబడ్డాయి..... ఈ రైతులందరూ కూడా తమ ఒక న్యాయం చేయాలని ప్రాధేయపడుతున్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వం



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సొంత ఇంటి కల నెరవేర్చలేకపోయిందని. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే పేదల సొంత ఇంటి కల నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16,21 వార్డుల్లో అర్హులు గల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్

**-ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు పంపిణీ**

**-సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి**

నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, సారథి రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు సందీప్ గౌడ్, మరియు సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాలూరు మండల కన్వీనర్ గా గంపల జయప్రకాశ్ రెడ్డి ....

ప్రజాప్రతినిధి//తిరుపతిజిల్లా :ప్రకటించిన బిజెపి నేత ముఖ్యఅతిథి నవీన్ కుమార్ రెడ్డి ఆదివారం తిరుపతి రూరల్ మండలంలోని శ్రీనాథ్ ధామంలో మేడసాని పురుషోత్తం నాయుడుగారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఆదేశానుసారం బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జయప్రకాష్ రెడ్డి గారి పేరుని ప్రకటించారు! ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వ సంపూర్ణ సహకారంతో రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి (బిజెపి టిడిపి జనసేన) ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ గ్రామస్థాయిలో గడపగడపకు చేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త నాయకులపై ఉందన్నారు భారతదేశ భద్రత కోసం సైనికునిగా విశేష సేవలందించి,శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వానికి బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షితులై బిజెపి మండల కన్వీనర్ గా జయప్రకాష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడం




ప్రతి ఒక్క భారతీయునికి ఆదర్శనీయమన్నారు! చంద్రగిరి నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి సంపూర్ణ సహకారం అందిస్తామని గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తామని నవీన్ కుమార్ రెడ్డి పురుషోత్తమ నాయుడులు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కాలూరు మురళి,కేపిఆర్ నాయుడు,హేమాద్రి నాయుడు (పుదిపట్ల)వేణుగోపాల్ (కాలూరు)చంగల్ రాయుడు,సుధాకర్ (చెర్లోపల్లి)మహేంద్ర కుమార్ (విద్యానగర్) మహేష్ రెడ్డి సుబ్రహ్మణ్యం (కాలూరు) తదితరులు పాల్గొన్నారు

# తిరుపతి స్థానిక పోరాట సమితిని బలపరచండి...

ప్రజాప్రతినిధి//తిరుపతిజిల్లా :తిరుపతి వాసులారా మనం వెంకటేశ్వర స్వామి పాదాల చెంత లక్ష్మీ నివాసం అయిన తిరుపతిలో ఉన్నాము ఇక్కడ ప్రతి ఇల్లు లక్షలాది రూపాయలతో తులతూగాలి అలా ఎందుకు లేదు స్థానికులు అప్పులో పుట్టి అప్పులో పెరిగి అప్పులో చనిపోతున్నారు దానికి కారణం టిటిడిలో నాన్ లోకల్ అధికారుల వల్ల పరాయి పాలకుల వలన స్థానికులకు హాకర్ లైసెన్స్ ఇవ్వమంటే ఇవ్వరు అదే ఎక్కడో పశ్చిమగోదావరి జిల్లా చెందినవారికి భారతీయ విద్యా భవన్ కు 11 ఎకరాలు టీటీడీ స్థలం ఇచ్చారు దానికి బాడుగ ఎంత తెలుసా ఎకరాకు 1000 రూపాయలు 11 ఎకరాలకు 11 వేల రూపాయలు నెలకు ఇది ఎంత అన్యాయం ఆలోచించండి తిరుపతి నగరం భాగ్యవంతుల నగరం కావాలంటే మీ ఇల్లు డబ్బుల తో



తులతూగాలంటే మీరు తిరుపతి స్థానిక రిజర్వేషన్ పోరాట సమితిని బలపరచాలి తిరపతి స్థానిక రిజర్వేషన్ పోరాట సమితి బలపడితేనే నువ్వు లక్షాధికారివి అవుతావు నువ్వు నేను మనం మనం మనం జనం జనం జనం ప్రభంజనమై టీటీడీలో నాన్ లోకల్ కోటను బద్దలు కొడతాం జై తిరుపతి డి ఎం సి భాస్కర్.

## మంత్రి బండి సంజయ్ నిధులతో
## సిసి రోడ్డు నిర్మాణ పనులు



మనప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 13 జులై :రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి 1 కోటి 30 లక్షల రూపాయలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారం తో కేటాయించారని బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ తెలియజేశారు. పెద్దలింగాపూర్ గ్రామంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్ముల అశోక్ యాదవ్, పయ్యావుల బాలయ్య యాదవ్,కొలనూరి ముత్తక్క, కారేద రమణారెడ్డి, తుమ్మనపల్లి కమలాకర్ రావు, పినికాశి అనిల్ కుమార్, కుమ్మరివెని చరణ్ ముదిరాజ్, కేతిరెడ్డి నారాయణరెడ్డి, అరకుటి అనిల్ కుమార్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డబ్బులు ఇచ్చుకో
## కార్డు పుచ్చుకో..?..



మనప్రజాప్రతినిధి// తిరుమలగిరి:పైరవికారుల బాగోతం తిరుమలగిరి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 14 సోమవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా నూతన రేషన్ కార్డుల మంజూరులో తిరుమలగిరి మండల తహసిల్దార్ కార్యాలయంలో కొంతమంది పైరవీ కారులు సిబ్బంది కలిసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నూతన కార్డుల కోసం మీ సేవ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్న నిబంధన ఉన్నప్పటికీ పైరవీకారులు తాసిల్దార్ కార్యాలయంలో తిష్ట వేసి కొంతమంది వ్యక్తులు కలిసి ఒక్కో లబ్ధిదారు నుండి పెద్ద మొత్తంలో మామూళ్ళు తీసుకొని కార్డులు ఇస్తున్నట్లు తెలుస్తోంది డబ్బులు ఇవ్వని వారి దరఖాస్తులను పెండింగ్లో పెట్టడంతో ఆగ్రహించిన కొంతమంది వ్యక్తులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డుల పంపిణీ పథకం కొంతమంది అవినీతి అధికారులకు వరంగా మారింది, కొన్ని రోజులుగా రేషన్ కార్డుల కోసం మీసేవ చుట్టూ తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి వేసారిన వారికి కార్డులు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు ఒక్కో లబ్ధిదారుడు నుండి పెద్ద మొత్తంలో మామూలు ఇవ్వడంతో వారికి వెంటనే కార్డులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది ఈ విషయంపై కొంతమంది గొడవకు దిగి అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది ఇప్పటికైనా అధికారులు తగు విచారణ జరిపి అవినీతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం
## బిజెపి కార్యకర్త



ప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం రేణిగుంట: జీపాలెం పంచాయితీలోని కుర్ర కాలువ పద్మా నగర్ లో నిరుపేద కుటుంబానికి చెందిన బాలసుబ్రమణ్యం అనారోగ్యంతో మరణించడంతో వారికి దహన క్రియల ఖర్చులకు గాను బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆదేశాల మేరకు బిజెపి యువ నాయకులు వేణు ముదిరాజ్ ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఉపాధ్యక్షుడు రాజారాయుల్ పాల్గొన్నారు.

## మిలిగిరిపేట గ్రామంలో
## పీర్ల పండుగ
## ఉత్సవాలు ఘనంగా



సదాశివపేట//మనప్రజాప్రతినిధి:సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం మిలిగిరి పేట గ్రామంలో ఘనంగా హుస్సేన్ భాష మౌలాలి ముర్తజల మొహరం పండగ ఉత్సవాలు ఆదివారం నాడు గ్రామం మిలగిరి పేట జరుపుకోవడం జరిగింది ఇందులో కుల మతాలకతీతంగా లేకుండా ఉత్సవంలో అలాగే ఆటపాటలతో కోలాటాలతో మొహరం పండుగను ఘనంగా జరుపుకున్నారు ప్రతి సంవత్సరం లాగానే గ్రామ ప్రజలు ప్రతి సంవత్సరం పీర్ల పండుగ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## డీసీసీబీ చైర్మన్
## జన్మదిన వేడుకలు ఘనంగా




మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ :డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి 53 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు పాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు ఆధ్వర్యంలో దుద్దెడ స్వయంభూ శంభు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద కేక్ కట్ చేసి ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ, అందరిని తనవాళ్ళుగా భావించె నాయకుడు చిట్టీ దేవేందర్ రెడ్డి రాజకీయాల్లో దిన దిన అభివృద్ధి చెందుతూ రాజకీయ ఉన్నత పదవులు పొందాలని, ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , వైస్ చైర్మన్ బట్ట పర్శ రాములు, మండల అధ్యక్షుడు వాసరి లింగరావు,మంచాల కనకరాములు, సుదర్శన్, మాజీ సర్పంచ్ మహదేవ్, ఆరేపల్లి శ్రినివాస్ ,రేపాక స్వామి, గంగుల వేంకటేశం, అఖిల్, సిద్దులు, చిరంజివి, జాని అంజి, శంభయ్య ,నరేష్ లతో పాటు సిడిఆర్ సేనా సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా
## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ : విశ్వనాథ్ పల్లి గ్రామానికి చెందిన చామంతుల బాలయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును గజ్వేల్ లో మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి చేతుల మీదుగా అందించారు రవీందర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కోడెల మల్లేష్ యాదవ్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిరుపేద ప్రజలు ఏదైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు తమ దృష్టికి తీసుకొస్తే ముందుగా ఎల్వోసీ ఇప్పించి లేదా, చికిత్స పొంది ఉంటే కనుక వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించడానికి మేము ఎల్లవేళలా ముందుంటామని తెలిపాడు. ఈ చెక్కు మంజూరులో సహకరించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డికి ,వంటేరు ప్రతాప్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మల్లేష్ యాదవ్.

## అంజిమేడు గ్రామంలో
## తొలి అడుగు కార్యక్రమం...

ప్రజాప్రతినిధి//ఏర్పేడుమండలం :శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో ఈరోజు ఏర్పేడు మండల%శీ% అంజిమేడు గ్రామములో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమము లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిన ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు రెడ్డివారి గురవారెడ్డి గారు, పేరం ధనంజయులునాయుడు. రవి నాయుడు, గుణయాదవ్ ,రాచేతి సుబ్రహ్మణ్యం, క్రిష్ణాప్ప మొదలియార్ ,శివాజిరెడ్డి ,మహేష్ రెడ్డి, గోపాలరెడ్డి, మునెయ్య, గురువారెడ్డి, సుధాకరరెడ్డి, జయచంద్ర రెడ్డి, ధర్మారెడ్డి, శివయ్య, శీను, డాక్టర్ మునెయ్య, బాలకృష్ణ ,కృష్ణవేణి , హంస, సీతాపతి ఆచారి, చంద్ర రెడ్డి, శివ, సురేంద్ర రెడ్డి, కుమారస్వామి, హరి, శీను ,రామయ్య, నాదమునిరెడ్డి, సుబ్బు యాదవ్ ,గంగిరెడ్డి, శేఖర్ ,సుధాకర్ నాయుడు, దినకర్ ,మనోహర్ నాయుడు,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అంజిమేడు

# భద్రాద్రి రాములోరి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే రాగమయి




సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:సత్తుపల్లి,, జూలై 13, మన ప్రజాప్రతినిధి న్యూస్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదివారం బాధ్యతలు ఆదివారం స్వీకరించారు. రాగమయి కు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,పోదాం వీరయ్య లు ఘన స్వాగతం పలికారు.అనంతరం రాములోరి దర్శనం చేసుకున్నారు.అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి...



మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి :తిరుమలగిరి మండల కేంద్రంలోని సీఎం సభ ప్రాంగణాన్ని పరిశీలించిన అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.ఆదివారం జిల్లా కలెక్టర్ ఈనెల 14వ తేదీన తుంగతుర్తి నియోజకవర్గం లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన పురస్కరించుకొని తిరుమలగిరిలో సభ స్థలిని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర



ముఖ్యమంత్రి సభకు సుమారు లక్ష మంది తరలి రానున్నందున అందుకు తగినట్లుగా భారీగా ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు ఇతర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు రానున్న సందర్భంగా అందుకనుగుణంగా ప్రత్యేకదారి ఆర్ డి ఓ వేణుమాదవరావు పకడ్బందీగా నిర్వహించాలన్నారు.విద్యుత్ సరఫరా నిరంతరం కొనసాగాలన్నారు. పోలీస్ శాఖ భద్రతా ఏర్పాట్లు పరిశీలించాలన్నారు.పాత్రికేయులకు వాసులు జారి చేసి ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేసినందున నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డిపిఆర్ ఓ కు సూచించారు. అలాగే కళాకారులతో కార్యక్రమాలు నిర్వహన ఏర్పాట్లుకు చర్యలు తీసుకోవాలన్నారు.మైకు ఏర్పాట్లపై సంబంధిత సమాచార శాఖ ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సిసి కెమెరాల ఏర్పాటులను అడిగి తెలుసుకున్నారు. లైటింగ్ ఏర్పాట్లు శానిటేషన్ వంటివి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు.అంతకుముందు భువనగిరి ఎం పి చామల కిరణ్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తో కలిసి సభాస్థలిని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. రాంబాబు, జడ్పి సి.ఈ.ఓ.అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్ ,జిల్లా అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు


# సివిల్ సప్లైస్ కలిసిన కలెక్టర్



మనప్రజాప్రతినిది//తిరుమలగిరి :తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని సీఎం సభ స్థలం ప్రాంగణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుండి చక్కని స్పందన చూసి, అదే క్రమంలో జూలై 14న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవానికి చర్యలు తీసుకున్నట్లు సివిల్ సప్లైస్ కమిషనర్ డి.ఎస్.చౌహన్ తెలిపారు.ఆదివారం సాయంత్రం 14న తుంగతుర్తి నియోజక వర్గంలోని తిరుమలగిరి లో నూతన రేషన్ కార్డులను ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సివిల్ సప్లైస్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము 5,61,343 కొత్త రేషన్ కార్డులకు 27, 83,346 మంది కొత్త సభ్యులను నమోదు చేయడం జరిగిందని, దీనికి గాను ప్రభుత్వానికి సంవత్సరం నకు 1,151 కోట్లు అదనంగా ఖర్చు వస్తుందన్నారు.రేషన్ కార్డు రాలేదని ఎవ్వరూ ఆందోళన చెందనవసరం లేదన్నారు.ప్రజాపాలనలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ తేజస్ లాల్ నందా మాట్లాడుతూ... జిల్లాలో 3,24,165 రేషన్ కార్డులు ఉండగా కొత్తగా 23,870 కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో61,715 కార్డులు ఉండగా కొత్తగా 4230 రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు.
పెద్ద ఎత్తున చేపడుతున్న ఈ మహా యజ్ఞానికి ప్రజలు నీరాజనం పలుకుతున్నట్లు తెలియజేసారు.బయోమెట్రిక్ విధానం ద్వారా పారదర్శకంగా అమలు పరుస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ నర్సింహా, అదనపు కలెక్టర్ పి.రాంబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వెండి శఠగోపం బహుకరించిన దుబ్బాక కాళిదాస్ గౌడ్ కనకలక్ష్మి



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కాప్రా : మేడ్చల్ జిల్లా కాప్రా1 డివిజన్లో పోచమ్మ సహిత రేణుక ఎల్లమ్మ ఆలయానికి దుబ్బాక కాళిదాసు కనక లక్ష్మి దంపతులు ఆలయానికి వెండి శఠగోపం బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ భక్తులకు ఆలయంలో అమ్మవారి దర్శన అనంతరం తీర్థప్రసాదాలతో పాటుగా తలపై శఠగోపం పెట్టడం ద్వారా. భక్తుడు తనలోని మూర?త్వం అహంకారం తొలిగిపోయి భగవంతుని కృపకు పార్థుడవుతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మండల రవీందర్ గౌడ్, మండల ఉమామహేశ్వర్, కొప్పుల కుమార్, నాగరాజు, దేవాలయ పూజారి మోహన్ భక్తులు పాల్గొన్నారు.

# జాన్‌పహాడ్ లో ఉచిత కంటి వైద్య శిబిరం



పాలకవీడు//మనప్రజాప్రతినిధి: లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జాన్‌పహాడ్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్లు లయన్ బట్టు మధు, లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మారుమూల ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.ఈ శిబిరంలో లయన్ కంటి ఆసుపత్రి, సూర్యాపేట వైద్య బృందం సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించబడ్డాయి. అవసరమైన వారికైతే ఉచిత శస్త్రచికిత్స కూడా అందించబడుతుందని వారు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలంటూ సూచించారు.కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ షేక్ యూసుఫ్, కోశాధికారి లయన్ సరికొప్పుల నాగేశ్వరరావు, విజన్ టెక్నీషియన్ బంగారు స్వాతి, క్యాంప్ ఆర్గనైజర్ లయన్ బాణాల వీరేందర్ చారి, బాల వెంకటేశ్వర్లు చారి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తగిలి రైతు మృతి




మనప్రజాప్రతినిధి//చేగుంట జులై 13:చేగుంట మండల పరిదిలోని బోనాల గ్రామం లో తన పొలం వద్ద ఉన్న ట్రాన్స్ఫారం కి ఫీజు వైర్ వెయ్యడానికి పోతే కరెంట్ షాక్ తగిలి అక్కడికి ఆ క్కడ మృతి చెందాడు, చేగుంట హెడ్ కానిస్టేబుల్ సతయ్య వివరాల ప్రకారం, బోనాల గ్రామానికి చెందిన మొరడి చిత్తం (59) తన పొలం వద్ద ఉన్న ట్రాన్స్ఫారం యొక్క ఫీజు వైర్ పోవడం వల్ల,ట్రాన్స్ఫర్ ఆఫ్ చేసి, వైర్ పెట్టడానికి ట్రాన్స్ఫారం పైకి ఎక్కిన తర్వాత, కరెంట్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు, విషయం తెలుసుకొన్న చేగుంట పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.